జీపీ కార్మికులను సత్కరిస్తున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి దంపతులు

గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : దసరా పండుగను పురస్కరించుకుని మండలంలోని తాటికొండ గ్రామ పంచాయతీ కార్మికులను సోమవారం స్థానిక సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి దంపతులు సత్కరించారు. కార్మికులకు రూ.వెయ్యి చొప్పున అందించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సేవలతోనే గ్రామం పరిశుభ్రంగా ఉందన్నారు. దీంతో వ్యాధులు వ్యాప్తి చెందడం లేదన్నారు. పంచాయతీ కార్మికులను సత్కరించడం మనందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామస్తులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.

మృతదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

చిల్పూరు, అక్టోబర్ 24 : మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య తండ్రి వేల్పుల కొమురయ్య మృతి చెందారు. మృతదేహాన్ని స్థానిక స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే, రైతుబంధు సమితి రాష్ట్ర చైర్మన్ తాటికొండ రాజయ్య, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిర్ర నాగరాజు, శ్యామ్ సుందర్‌రెడ్డి, సంపత్‌రాజ్, బత్తిని శ్రీనివాస్, దార అశోక్‌పాల్, జాన్‌పాల్, దార అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : మండలంలోని తానేధార్‌పల్లికి చెందిన గాదె సమ్మక్క(60) మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా చంద్రర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదె చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల రఘురాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి, గాదె పురుషోత్తం, చల్ల అనిల్ రెడ్డి, వార్డు సభ్యులు చుక్క రమేశ్, మేకల ప్రవీణ్, యూత్ మండల కార్యదర్శి గుండె రంజిత్, పగిడిపల్లి వెంకటేశ్, చుక్క ఆనంద్, మంద అనిల్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జోగు గోపి

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

పాలకుర్తి, అక్టోబర్ 24 : ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జోగు గోపి తెలిపారు. రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా మంత్రి ఎర్రబెల్లి కృషి చేశారని గోపి వివరించారు. అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పోశాల పవన్‌గౌడ్, నాయకులు పసులాది వెంకటేశ్, పసులాది ప్రశాంత్, జంపాల రాజు, శంకర్‌నాయక్, శ్రావణ్ ,రవివర్మ ,అన్నమయ్య ,సంపత్‌రెడ్డి, నరేశ్ ,సిద్ధు, వెంకటేశ్ ,మధు, శ్రీను, వెంకి పాల్గొన్నారు.

వైభవంగా దసరా సంబురాలు

- జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు
- పాలపిట్ట దర్శనానికి తరలిన ప్రజలు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే రాజయ్యకు జమ్మి పెట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తాటికొండలో సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 24 : విజయ దశమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల మధ్యలో దసరా వేడుకలను నిర్వహించారు. సాయంత్రం పిల్లలతో కలిసి స్థానికులు జమ్మి చెట్టు వద్దకు చేరుకుని పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకుతో అలయ్ బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్యకు స్థానికులు జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

రఘునాథపల్లిలో ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై రఘుపతి

తాటికొండలో సీతారాముల విగ్రహాలతో ఊరేగింపు

దసరా పండుగను పురస్కరించుకుని మండలంలోని తాటికొండలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి ఉత్స విగ్రహాలను వాగులోని జమ్మి చెట్టు వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శేష వాహనాన్ని మోశారు. అనంతరం జమ్మి చెట్టు వద్ద పూజలు నిర్వహించి గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఆయుధ పూజ నిర్వహించిన సీఐ రాజు

దసరా పండుగను పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం సీఐ సట్ల రాజు ఆయుధ పూజ నిర్వహించారు. అర్చకుడు తాటికొండ శ్రీనివాస్ ఆయుధ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ, ఏఎస్సై రాజమౌళి, గన్‌మెన్ కుమార్, కానిస్టేబుల్ రాఘవేందర్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : దసరా వేడుకల సందర్భంగా మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ప్రజలు విజయదశమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. జమ్మి వృక్షానికి మొక్కులు చెల్లించిన అనంతరం జమ్మి ఆకులను తీసుకొచ్చి పెద్దలకు సమర్పించి, వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయా గ్రామాల చావిడీలలో ఆనపకాయ(సొరకాయ) ను నరికి దసరా వేడుకలను జరుపుకున్నారు. జఫర్‌గఢ్‌లోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయుధపూజ, వాహన పూజ చేశారు. అర్చకులు ఎల్లంభట్ల శశిధర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేయగా ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటనారాయణ, రాజమౌళి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండల కేంద్రంతోపాటు పల్లగుట్ట, చిన్నపెండ్యాల, చిల్పూరు, రాజవర, నష్కల్, వంగాలపల్లి, కృష్ణాజిగూడెం, లింగంపల్లి గ్రామాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, మారెపల్లి తిరుమలకృష్ణామోహన్‌రెడ్డి, కర్నెకంటి స్వప్నావెంకటటేశ్, అరూరి ప్రణీతాప్రదీప్‌కుమార్, పుట్ట అంజలిదేవీరవీందర్‌రెడ్డి, ఎద్దునూరి రవీందర్ పాల్గొన్నారు. మరోవైపు సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, జాతీయ చేనేత సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జెల దామోదర్, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ సంపత్‌రాజ్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు సంపత్‌రెడ్డి, ప్రసాద్, రఘునాథ్, సత్యం, ఎల్లయ్య, హరిబాబు, రచ్చ రవీందర్ పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో రావణ వధ

చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో సోమవారం దసరా వేడుకలు నిర్వహించారు. భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణ వధలో సర్పంచ్ మామిడాల లింగారెడ్డి పాల్గొని నరకాసురుడి బొమ్మకు నిప్పంటించారు. అనంతరం దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, చిల్పూరు దేవస్థాన డైరెక్టర్, బీసీ సంక్షేమ

జఫర్‌గఢ్‌లో ఆయుధపూజ చేస్తున్న ఎస్సై మహేందర్

సంఘం మండల అధ్యక్షుడు బత్తుల రాజన్ బాబు, భగత్‌సింగ్ యూత్ సభ్యులు శ్రీనివాస్, శ్రీధర్, సతీశ్, శ్యామ్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలం కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం దసరా ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ దేవతలకు మేకలు, సోరకాయలను బలిచ్చారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్సై రఘుపతి ఆయుధపూజ చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనం దసరా పండుగ అని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పల్లగుట్టలో జరిగిన జమ్మి పూజలో పాట్లపల్లి శ్రీధర్‌రావు



చిన్నపెండ్యాలల్లో రావణ వధలో సర్పంచ్ లింగారెడ్డి, స్థానికులు

సాయుధ బలగాల భారీ కవాతు

జనగామలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి నేతృత్వంలో ఫ్లాగ్‌మార్చ్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 24 : ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలో సబ్ డివిజన్ పోలీసులు, రెండు కంపెనీల బీఎస్ఎఫ్ సాయుధ బలగాలు భారీ కవాతు నిర్వహించాయి. పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి దయానిలయం, సంజయ్ నగర్, ధర్మకంచ, గుండ్లగడ్డ, రైల్వే స్టేషన్, నెహ్రూపార్కు, ఆర్టీసీ చౌరస్తా మీదుగా బతుకమ్మకుంట వరకు ఏసీపీ కే దేవేందర్‌రెడ్డి నేతృత్వంలో బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రశాంతయుత వాతావరణం కల్పించినట్లు తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ప్రతిఒక్కరు ధైర్యంగా ఓటు వేయాలని పేర్కొన్నారు. ప్రజలకు మేమున్నామనే రక్షణ భరోసా కల్పించడానికి సాయుధ బలగాలతో భారీగా బల ప్రదర్శన నిర్వహించినట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్సైలు సృజన్, శ్వేత, అరుణ్, తిరుపతి, ఏఎస్సై మనోహర్‌రావు పాల్గొన్నారు.